జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 2 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# 'సూపర్‌సిక్స్' అమలుకు కట్టుబడి ఉన్నాం




గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణం.. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదు

తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టాం..

పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నాం

'పోలవరం' పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు

**మలకపల్లి**

ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో సీఎం పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం డప్పు కొట్టారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని చంద్రబాబు అన్నారు. తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పేదలను చులకనగా చూడొద్దని ఆదేశాలిచ్చానన్నారు. పింఛన్ తీసుకోనివారికి తర్వాతి నెలలో అందజేస్తున్నామని తెలిపారు. 'పోలవరం' పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు - మిగతా2లో



## ఏపీ రాజధాని ల్యాండ్ పూలింగ్ స్కీం విధి విధానాలు జారీ

ల్యాండ్ పూలింగ్ పథకం-2025 విధి విధానాలు జారీ చేసిన కూటమి ప్రభుత్వం

భూములు ఇచ్చే రైతులకు వర్తింపజేసే ప్రయోజనాలను పేర్కొన్న ప్రభుత్వం

జీవో జారీ చేసిన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి

**గుంటూరు**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్ పథకం-2025 విధి విధానాలను చంద్రబాబునాయుడు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు వర్తించే ప్రయోజనాలను ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఈ నోటిఫికేషన్ జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం రైతుల నుండి వేలాది ఎకరాల భూమిని సేకరించిన విషయం తెలిసిందే.

# రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు



సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

పజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర

పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి

లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం

పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే.

**గుంటూరు**

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం అనేది రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని, అందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని యువ విభాగాన్ని ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన యువ విభాగ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే. పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది.. .. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే.. - మిగతా2లో




## నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..
- దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి
- ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం




## ఇకపై అన్నిసేవలు ఒకేచోట..!

- భారతీయ రైల్వే సూపర్ యాప్ 'రైల్ వన్' వచ్చేసింది..!
- భారతీయ రైల్వే వివిధ అన్ని సేవలను ఒకే చోట ఏకీకృతం చేస్తుంది



## తమిళనాడులో భారీ పేలుడు..

- 8 మంది మృతి
- 15 మందికి తీవ్ర గాయాలు
- పేలుడు ధాటికి సత్తూరులోని బాణసంచా యూనిట్‌పై దట్టమైన పొగ



## వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు

- ఇప్పటివరకూ వంశీపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ మంజూరైనట్లయ్యింది.
- వల్లభనేని వంశీ జిల్లా జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం
- ఈ క్రమంలోనే వంద రోజులకు పైగా వల్లభనేని వంశీ విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ ఉన్నారు

## భారీగా జీతాలు పెంచిన ఏపీ ప్రభుత్వం

- ఉత్తర్వులు జారీ
- గిరిజన గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ బోధనా సిబ్బంది వేతనాలు పెంచిన ప్రభుత్వం
- 1659 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు పెంచుతూ ఆదేశాలు
- రూ.18000 నుంచి రూ.24,150కి పెంపు




**అమరావతి**

రాష్ట్రంలో గిరిజన సంక్షేమ గురుకులాల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ బోధనా సిబ్బందిపై రాష్ట్ర ప్రభుత్వం వరాలు ప్రకటించింది. వారి ఆర్థిక కష్టాలు తీర్చేందుకు వేతనాలు గణనీయంగా పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు - మిగతా3లో



## ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ఉండదు

- ఊహాగానాలకు తెరదించిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే
- ప్రస్తుతం తమ దృష్టంతా స్థానిక సంస్థల ఎన్నికలు, 2028లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలపై ఉంది
- తాను నాయకత్వ మార్పును కోరుకోవడం లేదు
- ముఖ్యమంత్రి పదవి కోసం తనకు ఏ ఎమ్మెల్యే మద్దతు అవసరం లేదు

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రారంభిస్తున్నాం



**విశాఖపట్నం**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండల ఉమిలాడ పంచాయితీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉదయాన్నే మంత్రి పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. తొలుత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో 2023 నుంచి వితంతు పింఛన్లు నిలిపి వేశారని ఆరోపించారు. దీనికి 'స్పౌజ్ కేటగిరీ'గా నామకరణం చేశామని వచ్చే నెల నుంచి వితంతు పింఛన్లు అందజేస్తామని వెల్లడించారు. చదువుకునే ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసి తల్లుల ఖాతాల్లో నగదు వేయడం - మిగతా2లో

# బాపట్ల మున్సిపల్ కమిషనర్ పర్యటన


మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో సందర్శన

**బాపట్ల జులై 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి మంగళవారం ఉదయం 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన -4 కార్యక్రమం కింద దత్తత తీసుకున్న ముదిగొండి సంధ్య, నాగరాజు కుటుంబాన్ని ఆయన సందర్శించారు. వారి జీవన పరిస్థితులను తెలుసుకుని, పిల్లల విద్యా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అవసరమైతే నేరుగా తనను కలవాలని సూచించారు. అనంతరం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్స్ సిహెచ్ కరుణ నజీర్ మరియు సచివాలయం ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు



# జొన్నగిరి గ్రామంలోపొలం పిలుస్తుంది కార్యక్రమం

**ప్రజా జ్యోతి తుగ్గలి** జొన్నగిరి గ్రామం,తుగ్గలి మండలం యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు గారు, పంచాయతీ కార్యదర్శి పద్మావతి గారు, వీఆర్వో కాశీ రంగస్వామి గారు మరియు జొన్నగిరి రైతు సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ అధికారి గారు ముఖ్యంగా అన్నదాత సుఖీభవ గురించి రైతులకు వివరించారు. అలాగే కౌలు కార్డుల యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించి ఎవరైనా పొలాలను కౌలుకు చేసుకునేవారు ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు విఆర్ఓ లను కలిసి కౌలు కార్డ్స్ తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే పంటల యొక్క స్థితిగతులను మరియు రైతులకు పంటల యొక్క సస్య సంరక్షణ చర్యల గురించి వివరించారు. అలాగే ప్రభుత్వం నుంచి సబ్సిడీ కింద వస్తున్న వేరుశనగ విత్తనాలను తీసుకోవాలని తెలియజేశారు. అలాగే ఏ రైతైనా డీలర్లు దగ్గరనుంచి విత్తనాలు, పురుగుమందులు గాని కొంటున్న రైతులు వారి దగ్గర నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. అలాగే పెండింగ్ లిస్టు వచ్చినది పెండింగ్ లిస్టులో ఉన్న రైతులు తక్షణమే రైతు సేవ కేంద్రం దగ్గరకు వచ్చి మీ యొక్క డీటెయిల్స్ రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి వెళ్ళవలెను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీనారాయణ, వి ఏ ఏ వెంకటేష్, వీహెచ్ఏ భార్గవి తదితరులు పాల్గొన్నారు.




# ఇకపై అన్నిసేవలు ఒకేచోట!

భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది. ఐఆర్‌సీటీసీ రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫామ్ టికెట్లను బుక్ చేసుకోవడంతో పాటు పీఎన్‌ఆర్ స్టేటస్, రైలు స్టేటస్ ట్రాక్, కోచ్ పొజిషన్, రైల్ మదద్ సేవలు అందించడంతో పాటు అభిప్రాయాలను సైతం ఒకే యాప్ ట్రాక్ చేయనున్నది. స్పష్టమైన ఇంటర్‌ఫేస్ యూజర్లకు మరింత మెరుగైన అనుభవం అందించేందుకు యాప్‌ని పరిచయం చేరసింది. భారతీయ రైల్వే వివిధ అన్ని సేవలను ఒకే చోట ఏకీకృతం చేస్తుంది. కొత్త రైల్ వన్ యాప్ గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ యాప్ స్టోర్ డౌన్‌లోడ్ చేరసుకునేందుకు అందుబాటులో ఉన్నది. గతంలో భారతీయ రైల్వేల సేవలకు వివిధ యాప్స్ ఉండేవి. దాంతో అన్ని పాస్‌వర్డ్‌లను గుర్తుంచుకోవడం ఇబ్బందికరంగా ఉండేది. ఈ యాప్‌తో ఒకేసారి సైన్ ఇన్ అవడంతో ఎక్కువ పాస్‌వర్డ్‌లు గుర్తుంచుకోవాల్సిన పని తప్పింది. యూజర్లు యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత ప్రస్తుతం ఉన్న రైల్ కనెక్ట్ లేదంటే యూటీఎస్‌ఆన్‌మొబైల్ ఐడీని ఉపయోగించి లాగిన్ అవ్వొచ్చు. ఎం-పిన్, బయోమెటిక్ ద్వారా అకౌంట్స్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. ఎంక్వైరీ కోసం మొబైల్ నంబర్/ఓటీపీ అథంటికేషన్ ద్వారా గెస్ట్ యాక్సెస్ సైతం అందుబాటులో ఉంది. ప్రస్తుతం ప్రయాణికులు ప్రస్తుతం వివిధ సేవల కోసం బహుళ యాప్‌లు, వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్, భోజనం ఆర్డర్ చేయడానికి ఐఆర్‌సీటీసీ ఫుడ్ ఆన్ ట్రాక్, ఫీడ్‌బ్యాక్ అందించేందుకు రైల్ మదద్, అన్ రిజర్వ్‌డ్ టికెట్ల కోసం యూటీఎస్, రైలు స్టేటస్ తెలుసుకునేందుకు నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్‌ను వినియోగిస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ప్రత్యేక హక్కులు ఉన్న ఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ 100 మిలియన్స్ డౌన్‌లోడ్స్‌ను అధిగమించింది. ఈ యాప్ రైల్వేలోనే అత్యంత ప్రజాదారణ ఉన్న యాప్‌ను నిలిచింది. ఇతర ప్లాట్‌ఫామ్స్ సైతం టికెట్ బుకింగ్స్ కోసం ఐఆర్‌సీటీసీపైనే ఆధారపడుతుంటాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల భారతీయ టికెట్ల బుకింగ్‌లో పలు మార్పులు చేసింది. ప్రయాణీకుల రిజర్వేషన్ వ్యవస్థలో గణనీయమైన మార్పులను అమలు చేస్తోంది. ప్రస్తుతం రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుండగా.. ఇకపై ఎనిమిది గంటల ముందే రైల్వే చార్ట్‌ను ప్రిపేర్ చేయనున్నది. దాంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు గంటలకు బయలుదేరే చార్ట్ ముందురోజు రాత్రి 9 గంటలకు చార్ట్ రెడీ అవుతుంది. మరో వైపు తత్కాల్ టికెట్ బుకింగ్‌లోనూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వేశాఖ ఆధార్‌తో అనుసంధానించింది.




# బీహార్‌లో ఇదేమి చోద్యం... 100 కోట్ల రహదారి

**పాట్నా :** బీహార్‌లో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటికి వచ్చింది. జెహానాబాద్ జిల్లాలో రూ.100 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో దారుణమైన నిర్లక్ష్యం వెలుగు చూసింది. కొత్తగా రోడ్డు వేసిన అధికారులు.. దాని మధ్యలో చెట్లను తొలగించకుండానే వాటి చుట్టూ రోడ్డు వేయడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నడిరోడ్డుపై చెట్లు తొలగించకుండానే కొత్త రోడ్డు వేయడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని.. స్థానికులు, ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర భయభ్రాంతులకు గురి అవుతున్నారు.పాట్నా-గయా ప్రధాన రహదారిపై జెహానాబాద్ జిల్లాలో ఈ రోడ్డును నిర్మించారు. ఇక్కడ 7.48 కిలోమీటర్ల మేర కొత్తగా రోడ్డును విస్తరించారు. సాధారణంగా రోడ్డు విస్తరణ పనులు చేపడితే.. వాటికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలి. ఆ తర్వాతే రోడ్డును విస్తరించాల్సి ఉంటుంది. కానీ అధికారులు మాత్రం అలా చేయలేదు. రోడ్డు విస్తరణకు ముందు అటవీశాఖను అనుమతుల కోసం సంప్రదించారు. అయితే చెట్లను తొలగించడానికి 14 హెక్టార్ల భూమిని పరిహారంగా అటవీశాఖ కోరింది. అందుకు అధికారులు ఆ 14 హెక్టార్ల భూమిని ఇవ్వలేకపోయారు. దీంతో అటవీశాఖ చెట్లను తొలగించడానికి అనుమతి ఇవ్వలేదు.అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో అధికారులు చెట్లను తొలగించకుండానే అలాగే రోడ్డు వేశారు. రోడ్డు మధ్యలో పెద్ద చెట్లు ఉండగా.. వాటి చుట్టూ రోడ్డును వేశారు. దూరం నుంచి చూస్తే ఆ రోడ్డు పచ్చగా అందంగా కనిపిస్తోంది. కానీ దగ్గరికి వెళ్తే మాత్రం అసలు ప్రమాదం తెలుస్తోంది. ఆ రోడ్డు "జిగ్‌జాగ్ గేమ్" లా ఉందని వాహనదారులు వాపోతున్నారు.ఆ రోడ్డుపై చెట్లు ఉండటం వల్ల చాలా ప్రమాదాలు జరిగాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.100 కోట్లతో ప్రమాదకరమైన రోడ్డును నిర్మించిన అధికారులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా జరగరాని పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారుజఇంత జరుగుతున్నప్పటికీ ఇంకా అధికారులు మాత్రం ఆ సమస్యను పరిష్కరించలేదు. రోడ్డు మధ్యలోనే సమస్యను ఉంచారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు చేస్తోందని.. కానీ ఇలాంటి నిర్లక్ష్యపు పనులతో ప్రజల పణాల ను ప్రమాదంలో పడేస్తున్నారని మండిపడుతున్నారు. వెంటనే చెట్లను తొలగించి రోడ్డును మంచిగా వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ఈ రోడ్డుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. అధికారులపై నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం రోడ్ల కోసం రూ. వందల కోట్లు ఖర్చు చేస్తోందని.. మరోవైపు అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## డా. రాధాకృష్ణ విద్యామిత్ర కిట్ల పంపిణీ

ఏ.మల్లవరం గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా




**కాకినాడ జులై 1 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి మండలం ఏ.మల్లవరం గ్రామంలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఈరోజు అందించారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నేతలు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ

కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా

ప్రత్తిపాడు గ్రామంలో వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందజేత



**కాకినాడ జూలై 1 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు గ్రామంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. మండల ఎన్డీయే కూటమి నేతలు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఈ సందర్భంగా హాజరయ్యారు.

## జగనన్న కాలనీలో రోడ్డు ఏర్పాటుకు సన్నహాలు

హుటావుదీనా రోడ్డుకు శంకుస్థాపన చేసిన కోగంటి

కాలనీకి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కోసం ఎదురుచూస్తున్న కాలనీవాసులు

జగనన్న కాలనీలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన- ఎన్టీఆర్ నగర్ పేరు మార్పు



**కంచికచర్ల, జూలై 01 - (ప్రజా జ్యోతి)** గత వైసీపీ ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలకు వెళ్లాలంటే రహదారులు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వార్త కథనాలతో దినపత్రికలలో ప్రచురించగా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఇటీవల దేవినేని వెంకటరమణ మోడల్ కాలనీలో రోడ్డు ప్రారంభించడానికి విచ్చేసినస్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు జగనన్న కాలనీవాసులు తమ సమస్యలను దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు దానిలో భాగంగానే మంగళవారం రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు తెలిపారు.పంచాయతీ నిధులతో జీఎస్టీతో రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజా సమస్యల మీద దృష్టి సారించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు సిద్ధాంతంతో తెలుగుదేశం పార్టీ పుట్టిందని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు నెరవేరుస్తూ నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచనలతో గ్రామాల అభివృద్ధి గత వైసిపి ప్రభుత్వం లో కాలనీలు కాదు ఊర్లే ఏర్పడతాయని చెప్పిన నాయకులు ఎటువంటి అభివృద్ధి చేయలేదని దీనితో పలు సమస్యలు కాలనీవాసులకు ఏర్పడ్డాయని ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని కోగంటి బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమా వెంకట్రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్,కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. జాతీయ క్రీడా విధానానికి కేంద్ర మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉత్పాదక రంగంలో ఉద్యోగకల్పన ప్రోత్సహించేందుకు కొత్త పథకం తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకం ఇవ్వనుంది. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 99,446 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. ఆగస్టు 1, 2025 నుంచి జూలై 31, 2027 వరకు సృష్టించే కొత్త ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. కొత్తగా ఉద్యోగం కల్పిస్తే 15 వేల రూపాయల ప్రోత్సాహం ఇవ్వనుంది. ఈపీఎఫ్ రెండు వాయిదాలలో కేంద్ర ప్రభుత్వం చెల్లించనుంది. లక్ష రూపాయల లోపు జీతం వచ్చే ఉద్యోగులకు వర్తించనుంది.

## ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ఉండదు

కర్ణాటక సర్కారులో త్వరలో నాయకత్వ మార్పు జరగబోతోందని, సిద్ధరామయ్య ను తొలగించి సీఎం పదవిని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు కట్టబెట్టబోతున్నారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఇవాళ కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం కావడం ఆ ప్రచారానికి మరింత ఊపు తెచ్చింది. దాంతో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆ ప్రచారాన్ని మొగ్గ దశలోనే తుంచేశారు. ప్రభుత్వంలో ఎలాంటి నాయకత్వ మార్పు ఉండబోదని చెప్పారు. తాను నాయకత్వ మార్పును కోరుకోవడం లేదని, ముఖ్యమంత్రి పదవి కోసం తనకు ఏ ఎమ్మెల్యే మద్దతు అవసరం లేదని చెప్పారు. ప్రస్తుతం తమ దృష్టంతా స్థానిక సంస్థల ఎన్నికలు, 2028లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలపై ఉందన్నారు. రణ్‌దీప్ సుర్జేవాలా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సమావేశమైంది ప్రభుత్వంలో నాయకత్వ మార్పుపై చర్చించేందుకు కాదని, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలపై చర్చించడానికని డీకే

# 'సూపర్‌సిక్స్' అమలుకు కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

"రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాం. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని చెప్పాం. వైకాపా హయాంలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును భ్రష్టు పట్టించారు. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. పోలవరాన్ని పూర్తిచేసే బాధ్యతను దేవుడు మళ్లీ నాకే ఇచ్చాడు. ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయ్యాయి. 2027 నాటికి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తాం. రాష్ట్రంలోని పర్యటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతాం. అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం. పెరిగిన ఆదాయాన్ని పేదలకు పంచుతాం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నాం. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం. తల్లికి వందనం కింద రూ.10వేల కోట్లు జమ చేశాం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రతో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు నెలకొల్పాం.

### గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే తాట తీస్తా

పోలవరానికి కేంద్రం 12,500 కోట్లు కేటాయించింది. రైల్వేజోన్ మంజూరు చేసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు ఇచ్చి ఆదుకున్నారు. ఏడాదిలో రాష్ట్రానికి రూ.9.5లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.5లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. యువతకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం. మెగా డీఎస్సీ కింద 16,500 మందికి ఉద్యోగాలు వస్తాయి. డీఎస్సీకి అనేక అడ్డంకులు సృష్టించారు. నిరుద్యోగ భృతికి త్వరలోనే శ్రీకారం చుడతాం. నిరుద్యోగ యువతకు కుటుంబపెద్దగా అండగా ఉంటా. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని చూడటమే లక్ష్యం. ప్రతి కుటుంబానికి సంక్షేమంతో పాటు సంపాదనకు మార్గం చూపుతాం. పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇప్పటికే లక్ష కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రానికి




రూ.10లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. అప్పులు తీర్చాలి.. వడ్డీ కట్టాలి.. సంపద సృష్టించాలి. గంజాయి, డ్రగ్స్ తీసుకునేవారు.. విక్రయించేవారిని ఉపేక్షించేది లేదు. అలాంటి వారి తాట తీస్తా. ఆడపిల్లపై చేయి వేస్తే ఈ భూమిమీద అదే చివరి రోజు. పోలీసులు సీసీ కెమెరాలు, టెక్నాలజీ సాయంతో తప్పు చేసేవాళ్లను పట్టుకోవాలి. రౌడీయిజాన్ని సహించను. తెలంగాణలో ఆదాయం ఉన్నా.. ఏపీలో ఇచ్చే పింఛనుతో పోటీలో దరిదాపుల్లో కూడా లేదు. నూటికి 13 శాతం మందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే" అని చంద్రబాబు అన్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రారంభిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

జరిగిందని అన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వం వలన 10 లక్షల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని కొనియాడారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అని అన్నారు. మరో ముఖ్య మైన హామీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అగస్టు 15 నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి రూ. 2,400 కోట్లు ఆర్థిక భారమైనా కూడా ఉచిత బస్సు పథకం అమలు చేసి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని తీవ్ర స్థాయిలో మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆంధ్రప్రదేశ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని, అదేవిధంగా చేసిన పనులకు రూ. 1, 35 లక్షల రూపాయిలు పాత బకాయిలు ఉన్నాయని అన్నారు. పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేశారని, అమ్మ ఒడి పథకం అని చెప్పి ఎంత మంది ఉంటే అంత మందికి నగదును ఇస్తామని చెప్పి ఒక్కరకి మాత్రమే నగదును ఇచ్చి మోసం చేసారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో




మత్స్యకారుల అభ్యున్నతిని విస్మరించారని, వారికి పరికరాలు ఇవ్వలేదని, చేపల వేట నిషేధం సమయంలో భృతి కింద రూ.10 వేలు తప్పా మరేమి ఫలితాలను ఇవ్వలేదని ఆరోపించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ల వద్దకు పరామర్శలకు వెళ్లడం, బెట్టింగ్ బ్యాచ్ వ్యక్తుల విగ్రహాలను ఆవిష్కరించడం తప్పా ఇంకేం పని లేదన్నారు. వైసీపీ నేతలు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న భూతాన్ని వెయ్యి అడుగుల లోతు గొయ్యి తవ్వి అందులో కప్పి బయటకు రాకుండా చేస్తామని తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల అభివృద్ధిని విస్మరించారని, గ్రామాల్లో ఒక్క సీసీ రహదారి కూడా శంకుస్థాపన చేపట్టలేదని, నేడు సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి గురించి అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. పరామర్శల పేరుతో నాటకాలు ఆడుతున్నారని, సొంత కార్యకర్తను కారు కిందపడి చనిపోతే పరామర్శ చేయకుండా గంజాయి బ్యాచ్ వద్దకు, అవినీతి చేసి జైళ్ళకు వెళ్లిన పలువురుని పరామర్శించడం రాజకీయ నాయకుడు లక్షణమా అని ప్రశ్నించారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం ఉమిలాడ గ్రామం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అచ్చెన్నాయుడు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఉమిలాడ పంచాయతీ పరిధిలో రూ.1.62 లక్షలతో రహదారిని ప్రారంభించారు. అదేవిధంగా అంతర్గత సీసీ రహదారులు రూ. 56 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. రూ.18, లక్షలతో సీసీ రహదారి ప్రారంభోత్సవం , రూ, 14 లక్షలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణ మూర్తి, పీఎసీఏస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాదంలో రాయుడు మిలటరీ హోటల్

**విశాఖపట్టణం :** విశాఖపట్నం హైవే రోడ్డుపై ఓ మిలిటరీ హోటల్ తిరుమల శ్రీవారి ఆలయ గర్భగుడి నమూనాతో నిర్మించబడి ఉండటమే కాకుండా, జయ ? విజయలు, బంగారు వాకిలి, రాములవారి మెడ, కులశేఖర పడి లాంటి కీలక ప్రాంతాల నమూనాలతో సెట్ వేయడంపై కొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోటల్ లో నాన్ వెజ్ వంటలు వడ్డించడంతో శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను కించపరచినట్లు భక్తులు మండిపడుతూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తిరుమల గర్భాలయ నమూనా.. అది కూడా హోటల్ రూపంలో? తిరుమల శ్రీవారి గర్భాలయం అంటే ప్రతి హిందువు గుండె లోతుల్లో భక్తితో నిలిచే పవిత్ర స్థలం. అలాంటి ఆలయ నమూనాను ఉపయోగించి ఓ హోటల్ నిర్మించడం, అందులో మాంసాహార వంటకాలను వడ్డించడం నిజంగా శ్రద్ధా సంపన్న భక్తుల మనసును కలచివేస్తోందన్నది అసలు ఆరోపణ. ఇది సాధారణ వ్యాపార చర్యగా కాకుండా, భక్తుల మత భావనలపై అవమానకరంగా ఉందంటూ భక్తులు మండిపడుతున్నారు. రాయుడు మిలిటరీ హోటల్ విశాఖపట్నం హైవే పక్కనే ఉన్న ఈ హోటల్ పేరు రాయుడు మిలిటరీ హోటల్. హోటల్ నిర్మాణం మొత్తం తిరుమల ఆలయ నిర్మాణ శైలిలోనే తీర్చిదిద్దబడినట్లు వైరల్ అవుతోంది. హోటల్ గేటు వద్ద జయ, విజయల విగ్రహాలు, ఆలయ సుదర్శన చక్రం గుర్తులు, స్వామివారి మెడలో కనిపించే అలంకరణలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తీర్థక్షేత్ర గౌరవాన్ని వ్యాపారానికి వాడకూడదన్నది పలువురి భక్తుల వాదన. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం కేవలం ఆలయం ఒక్కటే కాదని, అది కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక కేంద్రం.



అలాంటి గర్భాలయ నమూనాను ఓ మాంసాహార హోటల్ కు ఉపయోగించడమేంటని ప్రశ్నిస్తున్నారూ భక్తులు. ఇది భక్తుల మనోభావాలను గాయపరచడమే కాకుండా, తిరుమల ఆలయం గొప్పతనాన్ని, గౌరవాన్ని తక్కువ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టీటీడీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్ ఈ హోటల్ వ్యవహారాన్ని గుర్తించిన తిరుపతికి చెందిన కిరణ్ రాయల్ అనే భక్తుడు తక్షణమే టీటీడీ ఈఓ, చైర్మన్ లకు ఫిర్యాదు చేశారు. ఫోటోలు, వీడియోలతో సహా పూర్తి సమాచారం అందజేశారు. ఇదే కాకుండా హోటల్ ఎదుట నిరసన చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించారు. తిరుమల గౌరవాన్ని ఈ స్థాయిలో తక్కువ చేస్తూ ఎవరు వ్యాపారం చేసినా సహించేది లేదని స్పష్టంగా హెచ్చరించారు ఇలా శ్రీవారి గర్భాలయ నమూనాలతో నాన్ వెజ్ హోటళ్లు పెరిగిపోతే ఇది భక్తుల మనోభావాలపై ఘాతుకమే అవుతుంది. దీని పట్ల చర్యలు తీసుకోకపోతే, రాయుడు హోటల్ ఎదుట భక్తులంతా పెద్ద సంఖ్యలో ఆందోళన చేయడానికి సిద్ధం అవుతున్నామని కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. ఆయన మాటలకు సోషల్ మీడియాలోను భారీ స్పందన లభిస్తోంది. ఇలాంటి వాటిని అరికట్టడానికి టీటీడీ దృష్టి పెట్టాలని కిరణ్ రాయల్ అభిప్రాయపడుతున్నారు. కిరణ్ రాయల్ చేసిన ఫిర్యాదులో మరో కీలక అంశం ఉందని కొందరు భక్తులు వాదిస్తున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు విజిలెన్స్ స్పెషల్ వింగ్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుమల ఆలయ నమూనాలు, గుర్తులు ఎవరు దుర్వినియోగం చేస్తున్నారో పర్యవేక్షించే ప్రత్యేక బృందం అవసరం అన్నది ఆయన అభిప్రాయం. మండిపడుతున్న భక్తులు ఈ ఘటనపై సోషల్ మీడియా ద్వారా పెద్ద సంఖ్యలో భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి ప్రతిష్ఠను బిజినెస్‌కు వాడుకోవడం ఎంతవరకు న్యాయం? ఇది కేవలం అలంకరణ కాదు.. మతసంబంధిత గౌరవాన్ని తృణప్రాయంగా తీసుకునే చర్య అంటూ స్పందిస్తున్నారు. కొన్ని సంఘాలు ఇప్పటికే హోటల్ మూసివేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటివి ఒకసారి తలెత్తితే భవిష్యత్‌లో మరిన్ని ఉదంతాలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందుకే టీటీడీ ఈ విషయంలో తక్షణమే స్పందించి, న్యాయపరంగా, పరిపాలనా పరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. తిరుమల గర్భాలయ నమూనా పేరుతో మాంసాహార హోటల్ నడిపిన వ్యవహారం పునరావృతం కాకుండా.. టీటీడీ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. మొత్తం మీద ఈ విషయంపై టీటీడీ దృష్టి సారించినట్లు సమాచారం. అయితే చివరగా కొసమెరుపు ఏమిటంటే.. భక్తి కొద్ది ఆ నమూనాను తయారు చేసి ఉండవచ్చని, మరికొందరు నెటిజన్స్ హోటల్ యాజమాన్యానికి మద్దతుగా కామెంట్స్ చేయడం విశేషం

## భారీగా జీతాలు పెంచిన ఏపీ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. 1659 మంది అవుట్ సోర్సింగ్ బోధనా సిబ్బంది వేతనం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. కేటగిరి ఏ, బీ, సీలో ఉన్న అన్ని విద్యాసంస్థల్లోని బోధనా సిబ్బందికి వేతనాలు పెంచుతూ ఆదేశాలు విడుదల చేసింది. రూ.18000 నుంచి రూ.24,150కి పెంపు: కేటగిరీ ఏలో ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లో పనిచేసే జూనియర్ లెక్చరర్లు, పీడీ(సి), లైబ్రేరియన్ల వేతనం రూ.18000 నుంచి రూ.24,150కి పెంచారు. పీజీటీ ల వేతనాన్ని రూ.16,100 నుంచి రూ.24,150కి పెంచారు. టీజీటీ, పీడీ(ఎస్) వేతనాన్ని 14800 రూపాయల నుంచి 19,350 రూపాయలకు పెంచారు. పీఈటీ, ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ సిబ్బంది వేతనం 10 వేల 900 నుంచి 16 వేల 300 రూపాయలకు పెంచారు. కేటగిరీ బీలోని స్కూల్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లేదా కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాసంస్థల్లో పనిచేసే బోధనా సిబ్బంది వేతనాలూ పెరిగాయి. ఈ కేటగిరి విద్యాసంస్థల్లో పని చేసే 40 మంది జూనియర్ లెక్చరర్లు, 18 మంది పీజీటీల వేతనాలను పెంచారు. ఈ కేటగిరి విద్యాసంస్థల్లోని పీజీటీల జీతాన్ని 25 వేల నుంచి నుంచి 31 వేల 250కు పెంచారు. కేటగిరీ సీలోని అరకువాలీ బాలుర స్పోర్ట్స్ స్కూల్?లో పనిచేసే కోచ్ వేతనాన్ని 25 వేల నుంచి 31 వేల 250కు పెంచారు. అసిస్టెంట్ కోచ్ వేతనాన్ని 22 వేల నుంచి 27వేల 500కు పెంచారు. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల కార్యదర్శికి ప్రభుత్వం ఆదేశించింది. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా 2వ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్?కు ఆదేశించింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ మెమో జారీ చేశారు

## వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు

**విజయవాడ:** ఇళ్ల పట్టాల కేసులో వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరైంది. ఈ మేరకు వల్లభనేనికి వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాంతో ఇప్పటివరకూ వంశీపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ మంజూరైనట్లయ్యింది. రేపు వల్లభనేని వంశీ జిల్లా జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వల్లభనేని వంశీపై అనేక కేసులు బనాయించారు. ఈ క్రమంలోనే వంద రోజులకు పైగా వల్లభనేని వంశీ విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ ఉన్నారు. గత నెలలో రెండు కేసుల్లో వంశీకి బెయిల్ మంజూరు కాగా, తాజాగా ఇళ్ల పట్టాల కేసులో బెయిల్ మంజూరైంది. దాంతో వంశీపై పెట్టిన కేసులన్నింటిల్లోనూ బెయిల్ మంజూరైంది. మొత్తం అన్ని కేసుల్లోనూ వంశీకి బెయిల్ లభించడంతో రేపు(బుధవారం) జిల్లా జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు

-మొదటిపేజీ తరువాయి

వాళ్లందరిచేతా రాజీనామా చేయించాను. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కలిసే పోటీచేశాయి. 2014లో 67 మందితో గెలిచాం. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారు. .. ఎన్నికష్టాలు వచ్చినా, విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదు. ప్రజలకు అందుబాటులో ఉండడం అనేది చాలా ముఖ్యం. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలి. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారు. యూత్ వింగ్‌లో ఉన్న వారు ప్రభావంతంగా పనిచేయాలి. రాజకీయంగా ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని రాజకీయంగా పెంచడం నా చేతుల్లో ఉంది. పెరగాలంటే.. మీరు కష్టపడాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి. సమర్థత ఉన్నవారిని పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి. పార్టీని వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాలి.

**పార్టీ యువజన విభాగం నేతలతో జగన్ భేటీ**

.. మీ పనితీరును మీరు ఎప్పటికప్పుడు మీరే మదింపు చేసుకోండి. జోన్ల వారీగా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్లను కూడా పెడుతున్నాం. ఎమ్మెల్యేలుగా పోటీచేసిన యువకులు దీనికి ఉంటారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలోకి రావాలి. వాస్తవాలను చెప్పడానికి ఇది ఒక ఆయుధం. అన్యాయాలను, అక్రమాలను ఈ మాధ్యమం ద్వారా వెలుగులోకి తీసుకురావాలి. ప్రజలందరి దృష్టికి ఈ సమాచారాన్ని చేరవేయాలి. ఎవరికి, ఏ అన్యాయం జరిగినా సమాజం దృష్టికి తీసుకు రావాలి అని వైఎస్ జగన్ సూచించారు. ఈ భేటీలో యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు హాజరయ్యారు.

## మెడికల్ సీటు ఇప్పిస్తామని సజ్జల సన్నిహితులు మోసం చేశారు..

-మొదటిపేజీ తరువాయి

కాపాడాలంటూ ఎన్టీఆర్ జిల్లా పుట్రేల గ్రామానికి చెందిన జొన్నాద సాయిరాం కోరారు. రూ.కోట్ల ఖరీదు చేసే ఇంజక్షన్ చేయించాలని.. ప్రభుత్వం తరఫున వైద్యసాయం అందించి తమ చిన్నారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనలను పరిశీలించిన లోకేశ్.. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## బనకచర్లకు బ్రేక్...

**కర్నూలు :** బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వానికి షాక్ తగిలింది. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. అలాగే ఏపీ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. 3000 టీఎంసీల గోదావరి జలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయని.. ఇందులో 200 టీఎంసీలు ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుపై పలు అభ్యంతరాలు వచ్చాయన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు కావాల్సిన పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తున్నారని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది.బనకచర్ల ప్రాజెక్టు లో నీటి నిల్వపై కేంద్ర ప్రభుత్వంతో అధ్యయనం చేయించడం సహా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన అనుమతులు, పర్యావరణంపై ఏ మేరకు ప్రభావం పడుతుందనే దానిపై అంచనా వేసిన తర్వాతే బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కమిటీ వెల్లడించింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల ఇవ్వలేమన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలపై కేంద్ర జలసంఘం సాయంతో వరద నీటి లభ్యతపై అధ్యయనం చేయాలని సూచించింది. అలాగే గోదావరి వాటర్ డిస్పూట్స్ ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల పంపిణీపై సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి తీసుకోవాలని తెలిపింది.సముద్రంలో వృథాగా కలిసే గోదావరి వరద జలాలను రాయలసీమకు మళ్లించి.. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఏపీ ప్రభుత్వం భావించింది. గోదావరి నుంచి 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని.. ఇందులో 200 టీఎంసీల నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఉపయోగించుకుంటే రాయలసీమకు మేలు కలుగుతుందని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తున్నారు. సముద్రంలో వృధాగా కలిసే మిగులు జలాలను రెండు రాష్ట్రాలూ ఉపయోగించుకోవాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే రూ. 80,000 కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది.అయితే, తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

# రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్



ఆయన జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

మెట్టెక్కివలస లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కూన రవికుమార్,మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం





**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మిళతమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడం లో ఎంతగానో శ్రమించారు. ఈ మేరకు ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో మెటెక్కి వలస పదవ వార్డులో గాంధీ నగర్ కాలనీలో విగ్రహ దాతలు అయినటువంటి స్వర్గీయ మద్దిలి గన్నయ్య జ్ఞాపకార్థం తన కుమారులు మద్దిలి నాగరాజు , రంజిత్ కుమార్ నిర్మించిన బాబా సాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ,ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఇరు పార్టీలకు చెందిన నేతలు అయినప్పటికీ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కావడంతో ఒకే సమయానికి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరుడు స్వచ్ఛగా జీవిస్తున్నాడు అంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణం అన్నారు. దళిత కుటుంబంలో పుట్టి దేశ రాజ్యాంగాన్ని రచించిన స్థాయికి ఎదగడం గొప్ప విషయమని కొనియాడారు. ఆయన జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి అవసరమైన అంశాలను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరచారని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త పేడాడ రామ్మోహన్ ,వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ , మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి , మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ , మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ , నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి పేడాడ సూరపు నాయుడు ,అసిస్టెంట్ రిజిస్ట్రార్ కల్లేపల్లి రాము , ముత్తా విజయ్ ,ఎన్ని శ్రీదేవి , రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బోనేల అప్పారావు,ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు లోపింటి తేజేశ్వర్ రావు , కుంచె రాము , కొట్టుముడి చిన్నారావు , గుండు కరుణా కర్, దూసి సీతారాం , సవల పురం రమేష్ ,కె లక్ష్మణ రావు ,కుంచె జనార్దన్ రావు , తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించిన..ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 1** పోలవరం మండలం చేగొండ పల్లి గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం ఆమె చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, రమాదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల కళ్ళల్లో ఆనందం చూడటమే చంద్రబాబు ప్రధాన లక్ష్యం



**కంచికచర్ల, జులై 01 – (ప్రజాజ్యోతి)** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులకు వితంతువులకు నిరుపేదలకు ఆర్థిక భరోసా అని కంచి కచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు కంచికచర్ల పట్టణ పరిధిలో గల చెరువు కట్ట బజార్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంగళవారం కంచికచర్ల మార్కెట్ చైర్మన్ కోగంటి బాబు వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరికి పెన్షన్ పెంపుదల చేయడమే కాక ప్రతి నెల మొదటి తారీకున పెన్షన్ను ప్రతి ఒక్కరికి అందజేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుందన్నారు. వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు వీరిఅందరి కళ్ళల్లో ఆనందం చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు వేమా వెంకట్రావు, క్లస్టర్ అధికారి తడపనేని లక్ష్మణరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్స్, గుత్తా ఓంకార్, గూడవల్లి గణేష్, మండల సమైక్య అధ్యక్షురాలు నల నాగుల అరుణ, వేల్పుల శ్రీనివాసరావు, నంబూరు దుర్గారావు కంచికచర్లపంచాయతీ ఈవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# శాకాంబరి అలంకరణలో వారాహి అమ్మవారు





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వారాహి అమ్మవారు సప్తమాతృకల్లో ఒకరు. భక్తుల కోర్కెలను ,కష్టాలను తొలగించే దేవతగా కొలిచే వారాహి అమ్మవారు నవరాత్రి మహోత్సవాలు పొందూరు మండల కేంద్రంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు వేద మంత్రోచ్ఛనలతో ఆలయ ఆరంగంలో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.మంగళవారం నాడు వారాహి అమ్మవారిని,లలితా అమ్మవారిని లలిత గ్రూప్ సభ్యులు వివిధ రకాల కూరయాగలతో అత్యంత సుందరంగా అలంకరించారు. దీంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఈ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .ఈ సందర్భంగా అర్చకులు జగన్నాథ ఆచార్యులు మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించే పంటలను ,ఆహారాన్ని సమర్పించే పద్ధతినే శాకాంబరీ అలంకరణగా పేర్కొంటారని తెలిపారు. ఎటువంటి ప్రకృతి విపత్తులు సంభవించకుండా ,పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ చేసే ఒక ప్రత్యేక పూజా విధానం ఇది అని పేర్కొన్నారు. వారాహి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఎంతటి కష్టాన్ని అయినా దూరం చేయగల శక్తి వంతమైన స్వరూపమని అన్నారు.

## కర్నూలు రేంజ్ డి. ఐ. జి శ్రీ కోయ ప్రవీణ్ కుమార్ కలిసిన

వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ



**ప్రజా జ్యోతి దేవనకొండ** మంగళవారం రోజునకర్నూలు రేంజ్ డి. ఐ. జి శ్రీ కోయ ప్రవీణ్ కుమార్ సార్ గారిని శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిసిన వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు మరియు దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్ర నాయుడు గారు

# శక్తి యాప్‌డ్రగ్స్ అవగాహనపై పోలీసుల ప్రత్యేక కార్యచరణ



**బాపట్ల జూలై 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** శ్రీ మేధా జూనియర్ కళాశాల వేదికగా శక్తి యాప్ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది. చీరాల వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు నేతృత్వంలో జరిగిన సమావేశంలో సుమారు 700 విద్యార్థినులు పాల్గొన్నారు.జిల్లాలోని ప్రతి మహిళ మొబైల్‌ఫోన్లో శక్తి యాప్ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు పిలుపునిచ్చారు. అత్యవసర సందర్భంగా బటన్ నొక్కితే కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పోలీస్ సహాయం వెంటనే అందుతుందని తెలిపారు. శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 ను వీడియో,వాయిస్ కాల్ లేదా మెస్సేజ్ కోసం ఉపయోగించవచ్చని వివరించారు. డ్రగ్స్ వల్ల కలిగే హానికర దుష్పర్యవసానాలను పోస్టర్ల ద్వారా తెలియజేస్తూ, యువత వాటికి దగ్గర కాకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్ఐ రాజ్యలక్ష్మి, శక్తి బృంద ఎస్ఐ హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ ఎం.వి. దుర్గ కుమార్, అధ్యాపకుల బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మహిళా రక్షణకు శక్తి యాప్ ప్రభుత్వం తోడుగా ఉందని చెప్పే మాట ఒక నమ్మకమైన ఆధారం కావాలని అధికారులు పేర్కొన్నారు

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ నిరసన




**నందిగామ, జులై 01– (ప్రజాజ్యోతి)** నందిగామ ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమంజసం కాదని అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా చూసుకోవాలని దాడులకు పాల్పడిన టిఆర్ఎస్ పార్టీ వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్టు నాయకులు తెలియజేశారు.నిరసన అనంతరం ఆర్డీఓ బాలకృష్ణకు జర్నలిస్టులు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన రిపోర్టర్స్ అందరు పాల్గొన్నారు.


# ప్రగడపల్లి రైతులతో పొలం పిలుస్తుంది

కార్యక్రమం నిర్వహించిన...
వ్యవసాయ అధికారి కే. రాంబాబు,



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 1** పోలవరం మండలం ప్రగడపల్లి రైతులు తో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. వరి నారుమడుల యాజమాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏవో రాంబాబు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నర్సరీ బ్రెడ్ తయారు చేసుకొనుటకు ఒక ఎకరాకు 20 నుంచి 25 కేజీలు విత్తనం %ఽ% వెదజల్లే పద్ధతికి 24 కేజీలు %ఽ% బెంగాల్ ట్రాన్స్ ప్లాంటేషన్ కి 12 నుంచి 15 కేజీలు విత్తన మోతాదు అవసరం అవుతుందన్నారు. ఖరీఫ్ కు అనుకూలమైన రకాలు ఎం టి యు -1061, ఎం టి యు-1064 ఎం టి యు-1318, పి ఎల్ ఏ-1100, బీపీటీ5204, సంపద స్వర్ణ తదితర అనుకూలమైనవని ఆయన అన్నారు. ఒక ఎకరాకు ఐదు సెంట్లు నారుమడి సరిపోతుంది నారుమడి తయారు చేసుకునేటప్పుడు అవసరమైన నీరు మరియు మురుగునీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజ్ ఫెసిలిటీ ఉండే విధంగా తయారు చేసుకోవాలన్నారు. నాట్లు వేయటానికి నెల ముందు నారుమడి ప్రిపేర్ చేసుకోవాలని. ఐదు సెంట్ల నారుమడికి రెండు కేజీల నైట్రోజన్, బాస్వరం ఒక కేజీ, పొటాషియం కేజీ చొప్పున సిద్ధం చేసుకోవాలి. అరకేజీ నైట్రోజన్ మరియు బాస్వరం కేజీ, పటాస్ ఒక కేజీ దుక్కు లో వేసుకోనవలను %ఽ% తదుపరి పది నుంచి పదిహేను రోజులు అరకేజీ నైట్రోజన్ వేయవలెను. నారుమడిలో కాండం తోలుచుపురుగు, ఆకు ముడత, హిస్ప తదితర పురుగుల నివారణకు క్లోరిపైరిపాస్ 2.5 ఎమ్మెల్ / లీటర్ల లేదా ప్రొఫెనోపాస్ 2 ఎమ్మెల్ /లీటర్ల నీటికి చొప్పున పిచికారి చేసుకొనవలెను లేదా 160 గ్రాములు కార్బోఫ్యూరాన్3జి గుళికలు సెంటు నారుమడికి వెద జలవలను ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే రాంబాబు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రమ్య, రైతులు వేగివాడ పుష్పరరావు,చోడపిండి వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జన్మదిన వేడుకలు.





**పాతపట్నం జూలై 01, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో అంబరాన్నింటిన పుట్టినరోజు సంబరాలు. అలాగే ఎమ్మెల్యే జన్మదిన వేడుకలలో భాగంగా అభిమానులు, నాయకులు,కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఐ క్యాంపులు,బ్లడ్ బ్యాంకులకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై బ్లడ్ డొనేట్ చేసిన డోనర్స్ కు మెమొంటోస్ అందించారు శాసనసభ్యులుమామిడి గోవిందరావు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు.ఐ క్యాంపులు,బ్లడ్ డొనేషన్ క్యాంపులు, నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించిన ఐదు మండలాల ఎమ్మెల్యే ఎంజీఆర్ అభిమానులు నాయకులకు సుమారుగా 5000 మందికి పైగా కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు భోజన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాలను దగ్గరుండి పాతపట్నం మండల అధ్యక్షుడు పైల బాబ్జి, టౌన్ అధ్యక్షుడు సైలాడ సతీష్ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఘనంగా “ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్” (ఫ్లో బస్) ప్రారంభం...






**జూలై 1, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** భారతదేశంలో మొట్టమొదటి ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ (ఫ్లో బస్) ని మంగళవారం ఎస్ పి ఎంవివి , వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ ప్రారంభించారు. ఎదోద్వాజ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన విప్లవాత్మక మొబైల్ ల్యాబ్, ఎస్ పి ఎంవివి యొక్క ఎస్ఎస్ ఐ ఐ ఇ -టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ ఇంక్యుబేట్ చేయబడింది. స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ కింద , ద్వారా , 25 లక్షలు మంజూరు చేయబడింది తెలంగాణలో 40,000ం కంటే ఎక్కువ మంది విద్యార్థులను విజయవంతంగా ప్రేరేపించిన తర్వాత, ఫ్లో బస్సు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించింది, ఎస్ పి ఎంవివి లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది, ఇక్కడ విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఇతర సభ్యులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను అన్వేషించే అవకాశాన్ని పొందారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎన్. రజని, వ్యవస్థాపకుడు, సి ఇ ఓ మధులాష్ బాబు క్రోవ్విడి అతని బృందం వారి వినూత్న స్ఫూర్తికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు మరియు వేగవంతమైన సాంకేతిక పురోగతి మధ్య తదుపరి తరాన్ని రూపొందించడంలో ఆచరణాత్మక అభ్యాసం పాత్రను నొక్కి చెప్పారు. ఫ్లో బస్ అనేది సౌరశక్తితో నడిచే మొబైల్ ఇన్నోవేషన్ ల్యాబ్, ఇది విద్యార్థులకు సాంకేతిక పురోగతి అందిస్తుంది. ఫ్లో లో ఇవి ఉన్నాయి: రోబోటిక్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆగ్మెంటెడ్ మరియు వర్చువల్ రియాలిటీ 3డి ప్రింటింగ్ హెూలోగ్రామ్‌లు డ్రోన్‌లు వాతావరణ పర్యవేక్షణ స్టేషన్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ టూల్స్ మొబైల్ ప్లానిటోరియం మేకర్స్ స్పేస్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్ ఈ వాహనం ఆంధ్రప్రదేశ్ లో మొదటిది కావడం గమనార్హం...

# బద్వేల్ నియోజకవర్గంలో నానాటికి పెరిగిపోతున్న భూ కబ్జాలను అరికట్టడంలో విఫలమైన రెవెన్యూ అధికారులు

**బద్వేల్ జూలై 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం లోని భూకబ్జాలను అరికట్టడంలో అందులో నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్ పట్టణంలో జరుగుతున్న భూమాఫియాకు అడ్డుకట్ట వేయడంలో రెవెన్యూ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని, బహిరంగంగా చట్టం పేరు చెబుతూ, లోపాయి కారిగా అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ) జిల్లా కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ ఘాటుగా విమర్శించారు. ఈరోజు ఉదయం బద్వేల్ పట్టణంలోని స్థానిక భగత్ సింగ్ నగర్ నందు పార్టీ జిల్లా సమితి సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల పరిధిలో గత ప్రభుత్వంలో వేలాది ఎకరాల అక్రమాలు జరిగాయని ఆ విషయమై భారత కమ్యూనిస్టు పార్టీ ఎమ్ ఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో అనేకమార్లు వినతి పత్రాల రూపంలో మరియు పత్రికా ముఖంగా కడప జిల్లా కలెక్టర్ గారికి ఆర్డిఓ గారికి సంబంధిత నియోజకవర్గంలోని తాసిల్దార్ గారికి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వడం జరిగిందని, కానీ నేటికీ ఏ ఒక్క చట్టపరమైన చర్య తీసుకున్న సందర్భాలు లేవని, కానీ పత్రికలు మీడియా వస్తే మాత్రం మేము ఎక్కడ భూకబ్జాలకు తావు ఇవ్వం అంటూ నామమాత్రపు ప్రగల్భాలు పలుకుతూ, నియోజకవర్గంలోని అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి పేరు చెప్పి మీరు అక్కడికి వెళ్ళండి వారి చేత ఒక ఫోన్ కాల్ చేయించండి, లేకపోతే మేము చూసి చూడనట్టు వ్యవహరిస్తాం మీరు ఈ లోపు హైకోర్టుకు వెళ్ళండి స్టే తెచ్చుకోండి అంటూ కబ్జాదారులకు రెవెన్యూ సిబ్బంది సూచనలు సలహాలు ఇస్తున్నారని బద్వేల్ నియోజకవర్గం లోని ప్రజల్లో విపరీతమైన చర్చ జరుగుతున్నదని దీనికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదే రకంగా గోపవరం మండలం మడకలవారిపల్లి పంచాయతీ శివాలయం పక్కన మరియు ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 891,892/1,892/3,812లలో దేవాదాయ శాఖ మరియు రెవెన్యూ భూములలో ఉన్న సరిహద్దు రాళ్ళను మరియు బోర్డులను తొలగించి కులం పేరుతో మతం పేరుతో కోట్లాది రూపాయలు విలువైన స్థలాన్ని ఆక్రమించి సెలవు దినాలలో నిర్మాణాలు చేపడుతుంటే ఇంత పెద్ద సచివాలయ రెవెన్యూ వ్యవస్థ ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు. ఎవరైనా వెళ్లి ఆక్రమణదారులను ప్రశ్నిస్తే మాకు ఫలానా అధికార పార్టీకి చెందిన నాయకుని సిఫారసు ఉన్నది మేము చేసుకుంటాం మమ్మల్ని ఎవడు ఆపేది అంటూ దురుసుగా ప్రవర్తిస్తూ, మేము పలాన మతానికి చెందిన వాళ్ళం మా మత విశ్వాసాలను దెబ్బతీస్తారా అంటూ తమ బూదాహానికి మతాన్ని అడ్డుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నిటికీ ప్రధానమైన కారణం రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం మరియు వీరికి వత్తాసు పలుకుతున్న బద్వేల్ నియోజకవర్గం శాసిస్తున్న ఒక ప్రధానమైన నాయకుని అండదండలే కారణమని నియోజకవర్గంలో ప్రజల మధ్యలో చర్చ జరుగుతున్నదని, అధికార పార్టీ నాయకులకు కబ్జాలపై నిజమైన విశ్వాసం విధేయత ఉంటే రెవెన్యూ అధికారుల పనిని చట్టపరంగా వాళ్ళని చేసుకొని ఇవ్వాలని మీరు కబ్జాదారులకు వ్యతిరేకంగా అధికారులను ఆదేశిస్తూ కూటమి ప్రభుత్వ విధానాలకు తూట్లు పడుతుందని ఇది మీరు గమనంలో పెట్టుకోవాలని వారు సూచించారు. అలాగే గత 2014 నుండి అధికార పార్టీ నాయకుల మాటలు విని అనేకమంది ఉన్నతాధికారులు జైలుకు వెళ్లారని ఈ విషయాన్ని ప్రస్తుత అధికారులు దృష్టిలో ఉంచుకొని బద్వేల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ప్రజలకు ఇవ్వాలని అదే సమయంలో బద్వేల్ పట్టణంలో ఉన్న శివాలయం మరియు కుంట భూముల ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తక్షణమే వాటిని తొలగించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో జూలై నెల రెండవ వారంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య, నియోజకవర్గ నాయకులు రామరాజు, విజయ రావు, కే బాబు, జయరామరాజు, విద్యార్థి సంఘం( ఏఐఎస్ఎ) జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్ నాయకులు జైపాల్ గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



# గుత్తిలో ఘనంగా డాక్టర్స్ దినోత్సవం..

**ప్రజా జ్యోతి రిపోర్టర్...** గుత్తి :లయన్స్ క్లబ్ ఆఫ్ గుత్తి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ గుత్తి ఫోర్ట్ తోపాటు విడిజి - 1ఎంజెఎఫ్ లయన్ డాక్టర్ ఎం.విరుపాక్షరెడ్డి 316జె తో కలిసి మంగళవారం గుత్తి పట్టణంలోని స్థానిక గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.. ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లను డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సిఎన్ ఎల్లప్ప మెడికల్ ఆఫీసర్ గుత్తి మరియు ఆసుపత్రిలో ఉన్న డాక్టర్స్ అందరికి సన్మానంతో పాటు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ..అనంతరం ఐపీపీ అయినా లయన్ టి శ్రీనివాసులు లయన్స్ క్లబ్ ఆఫ్ గుత్తి , పుట్టినరోజు కావడంతో కేకు కట్ చేసి బర్త్ డే విషెస్ తెలిపారు..ఈ కార్యక్రమంలో లయన్ మెంబెర్స్ లయన్ షైక్ మహబూబ్ భాష,లయన్ వై. హనుమేష్ రెడ్డి,లయన్ జి. చిన్న వెంకటస్వామి,లయన్ బి. సంజప్ప యాదవ్, లయన్ కందుల హేమలత, లయన్ మక్బుల్ భాష, లయన్ చైతన్య తదితరులు పాల్గొన్నారు..




## హై కమాండ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ బిజెపి నూతనఅధ్యక్షుడిగా నియమించిన పి.వి.ఎన్ మాధవ్ కు శుభాకాంక్షలు తెలిపిన..

సిఐడి లీగల్ అడ్వైజర్ బి.వి.ఆర్ మూర్తి



**బూర్జ (ప్రజా జ్యోతి)** హై కమాండ్ ఆదేశాల మేరకు నూతనంగా నియమించిన ఆంధ్రప్రదేశ్ బిజెపి పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ .పి.వి.ఎన్ మాధవ్ కు సిఐడి లీగల్ అడ్వైజర్ బి.వి.ఆర్ మూర్తి శుభాకాంక్షలు తెలుపుతూ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో కింజరాపు సూర్యనారాయణ, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## యస్వీయూలో అకడమిక్ కన్సల్టెంట్ల పనితీరుపై సమీక్ష



**జులై 1, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** 2024-25 విద్యా సంవత్సరంలో అకడమిక్ కన్సల్టెంట్లు / కోఆర్డినేటర్ల పనితీరుపై సమీక్ష కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షలు ఈనెల 1 వ తేదీ నుంచి 5 వ తేదీ వరకు జరుగుతాయి.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అప్పారావు ఆధ్వర్యంలో, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, వివిధ శాఖల అధికారులతో కలసి ఈ సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ రోజు కింది విభాగాల్లో అకడమిక్ 43 మంది కన్సల్టెంట్స్ హాజరయ్యారు. 1. ఆంత్రోపాలజీ (రెగ్యులర్ కోర్సు)2. బయో-కెమిస్ట్రీ (రెగ్యులర్ కోర్సు)3. బయో-కెమిస్ట్రీ - ఇమ్యునోటెక్నాలజీ (సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సు) 4. బయో-టెక్నాలజీ (సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సు) 5. మైక్రోబయాలజీ - ఇండస్ట్రియల్ మైక్రోబయాలజీ (సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సు) 6.కెమిస్ట్రీ (రెగ్యులర్కోర్సు)7.ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ (రెగ్యులర్ కోర్సు)8. జియాలజీ (రెగ్యులర్ కోర్సు)9. జియాలజీ (డిడిఇ)10. హెూమ్ సైన్స్ (రెగ్యులర్ కోర్సు)11. హెూమ్ సైన్స్ - ఫుడ్ టెక్నాలజీ (సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సు) 12. మ్యాథమెటిక్స్ (రెగ్యులర్ కోర్సు)13. జియోగ్రఫీ (రెగ్యులర్ కోర్సు)14. ఫిజిక్స్ (రెగ్యులర్ కోర్సు)15. స్టాటిస్టిక్స్ (రెగ్యులర్ కోర్సు).

## లచ్చయ్యపేట పంచాయతీ కంట్లం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు . ..... నగరపు శ్రీనివాస్**



**బూర్జ (ప్రజా జ్యోతి)** ,ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో నగరపు శ్రీనివాస్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరించారు అలాగే రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని పింఛన్ పెంచి ఒకటో తారీకు సెలవు దినాలు అయితే ముందు రోజే పంపిణీ చేసిన ఘనత స్థానిక శాసనసభ్యులు కూనరవికుమార్ గారికి దేశ చరిత్రలోనే ఒక్క చంద్రబాబు నాయుడు గారికి చెందుతుందని శ్రీనివాస్ కొనియాడారు కార్యక్రమంలో బైరి మల్లేశ్వరరావు, గొలివి గోవిందరావు, కింజరాపు రవికుమార్, గోరంట లక్ష్మయ్య నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు,

## డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఇన్ స్టెంట్ పరీక్షలు వాయిదా

**జూలై 1,తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ ఐదో సెమిస్టర్ ఇన్ స్టంట్ పరీక్షలు నాలుగు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్టు యస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు. జులై నెల 2 వ తేదీన ప్రారంభం కావాల్సిన యుజి ఐదవ సెమిస్టర్ ఇన్ స్టెంట్ పరీక్షలు జూలై 7 వ తేదీ నుంచి జరుగుతాయని, పరీక్షల నూతన టైం టేబుల్ ను యస్వీయూ పరీక్షల వెబిసైట్ లో చూడొచ్చని వారు తెలిపారు.

## గజ్జినపూడి గ్రామంలో ముదునూరి మురళీకృష్ణం రాజు పర్యటన

వైఎస్సార్సీపీ కుటుంబానికి భరోసానిచ్చిన మురళీ రాజు

అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్



ప్రత్తిపాడు మండలానికి చెందిన గజ్జినపూడి గ్రామంలో ఇటీవల హార్ట్ స్టంట్ ఆపరేషన్ చేయించుకున్న సారిపల్లి చిట్టిబాబు గారిని పరామర్శించేందుకు వైఎస్సార్సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు వ్యక్తిగతంగా వెళ్లి ఆయన్ని పలకరించారు. ఈ సందర్భంగా బాధితునికి ?5000 ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి ధైర్యం చెప్పారు. “మీ కుటుంబానికి అండగా ఉంటాను” అని హామీ ఇచ్చారు. ఆయన సానుభూతి, సహాయంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జినపూడి ఎంపీటీసీ మొల్లి వీరబాబు గారు, మాజీ వైస్ ఎంపీపీ అల్లు సత్తిబాబు గారు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అనకాపల్లి నూకరాజు గారు, బోడపాటి వీర నాగేశ్వరరావు గారు, గార శ్రీను గారు, చంద్రడా అర్జున్ గారు, కాకర రాంబాబు గారు, బుర్రే నాగేశ్వరరావు గారు, కొండిపూడి అప్పారావు గారు, నీలి రాంబాబు గారు, బర్ల ఏసుబాబు గారు, అల్లు చిన్ని గారు, కోలా తాతబాబు గారు, బొల్లు నాగేశ్వరరావు గారు, జువ్వల దొరబాబు గారు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బాపట్లలో ఘనంగా




**బాపట్ల, జూలై 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం బాపట్ల అంబేద్కర్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమాన్ని సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ, విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్‌స్టన్, అంజు మన్ కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పిచ్-డే-దళిత-అల్పసంఖ్యాక అగ్రవర్ణ పేదల (పి డి ఏ) హక్కుల కోసం అఖిలేష్ యాదవ్ పోరాడుతున్న తీరును వివరించారు. సమాజవాది పార్టీ సామాజిక న్యాయం సూత్రాలపై ఆధారపడి పనిచేస్తోందని తెలిపారు. త్వరలో అఖిలేష్ యాదవ్ బాపట్ల పర్యటనకు ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీనివాస్ వెల్లడించారు. సింగరకొండ మాట్లాడుతూ, ఇండియా కూటమిలో సమాజవాది పార్టీ చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి మద్దతు తెలియజేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పరిపాలన వైఫల్యాలను ఈ సందర్భంగా ఎండగట్టారు. ప్రిన్సిపాల్ శ్యామ్ లివింగ్‌స్టన్ మాట్లాడుతూ, మేధ శ్రీనివాసరావు నేతృత్వంలో సమాజవాది పార్టీ బాపట్లలో చురుకుగా పని చేస్తోందని, తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు, అభిమానులు, బహుజనులు, విద్యార్థులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అఖిలేష్ యాదవ్ దేశానికి, బహుజన సమాజానికి మేలు చేయాలని, శ్రీకృష్ణుని ఆశీర్వాదంతో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పింఛన్ల పంపిణిలో పాల్గొన్న తెలుగుదేశం మండల నాయకులు.







**అనంతగిరి జులై 1. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీ.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలంలో గుమ్మ కోట. పెద్దబిడ్డ.బొర్రా.అనంతగిరి. ఎగువ శోభ. చిలకలగేడ్డ. తదితర గ్రామ పంచాయతీల పరిధి సచివాలయ సిబ్బందితో స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని మంగళవారం నాడు పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పెద్ద బిడ్డ పంచాయితీలోతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. గుమ్మకోట పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భీమరాజు. బొర్రా గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ అప్పారావు. పింఛన్ల పంపిణీ చేశారు. సచివాలయ ఉద్యోగ సిబ్బందితో కలిసి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోష్ కరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..
"రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందనే
మాటను వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వం నిజం చేసింది" ....




**పాతపట్నం జూలై 01 ప్రజా జ్యోతి న్యూస్..** రైతులకు కనీస మద్దతు ధర కూడా ఇవ్వలేని స్థితిలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి అన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాని స్పష్టం చేశారు. "మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అత్యంత పారదర్శకతతో పాలన చేశారు. రైతుల సంక్షేమం పట్ల తన నిబద్ధతను నిరూపించుకున్నారు," అన్నారు. "ఆయన పరిపాలనలో రైతులు తమ ఉత్పత్తులకు సరసమైన ధరలను పొందారు, ఇది ఆయన అంకితభావానికి నిదర్శనం." "ఈ కూటమి ప్రభుత్వం మన రైతులకు కనీసం గిట్టుబాటు ధరలను కూడా అందించలేకపోవడం నిజంగా విచారకరం. ఇది రాష్ట్రానికి వెన్నెముక అయిన వ్యవసాయ వర్గం పట్ల వారికి అవగాహన, శ్రద్ధ లేదని స్పష్టంగా చూపిస్తుంది," అని అన్నారు. వై.ఎస్.ఆర్.సి.పి. హయాంలో గ్రామంలోనే రైతు భరోసా కేంద్రాల (ఆర్.బి.కె.) ద్వారా రైతులకు సమగ్ర సేవలు అందించబడ్డాయని గుర్తు చేశారు. "సేద్యం సజావుగా సాగేందుకు ఏటా మూడు విడతలలో రైతు భరోసాతో తోడ్పడింది. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలను ఇంటి వద్దకే అందజేసింది" అని అన్నారు. అంతేకాకుండా, ఏ పంటకు ఏ తెగులు సోకినా, ఆర్.బి.కె. సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందించేవారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న పంటలకు వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా అందించి ఆదుకుందని వెల్లడించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించింది కూడా జగనన్న ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేనిఫెస్టోలో రూ. 12,500/- చెప్పినప్పటికీ, జగనన్న ప్రభుత్వం రూ. 13,500/- అందించారని గుర్తు చేశారు. దళారుల ద్వారా రైతులు మోసపోకూడదనే ఉద్దేశ్యంతో జగనన్న విత్తనం నుంచి విక్రయం దాకా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అండగా నిలిచారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థకు తావు లేకుండా చేసిందన్నారు. రైతులపై భారం లేకుండా పూర్తి ప్రీమియం బాధ్యతను ప్రభుత్వమే తీసుకొని బీమా రక్షణ కల్పిస్తూ ఒక సీజన్ పరిహారం మరుసటి ఏడాది అదే సీజన్ రాకముందే ఉచిత పంటల బీమా రూపంలో అందించారన్నారు. "ఈ చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో కల్తీ ఎరువులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు". రైతులకు రుణమాఫీ చేస్తానని బూటకపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను అన్ని విధాలుగా గుండెకోత కోశారని ధ్వజమెత్తారు. "తనకు తాను విజనరీ అని చెప్పుకునే చంద్రబాబుకు అన్నం పెట్టే రైతులంటే ఎప్పుడూ చులకనే" అని ఆమె మండిపడ్డారు. "ఆచరణ లేని, సాధ్యం కాని హామీలతో అన్నదాతలను ఊహల పల్లకిలో ఊరేగించిన కూటమి ప్రభుత్వం కాడి పారేసి చేతులెత్తేసింది. బడ్జెట్లోనూ రైతుల నోట్లో మట్టి కొట్టింది" అని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే బేషరతుగా ప్రతీ రైతు కుటుంబానికి రూ. 20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని సూపర్ సిక్స్‌లో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పంటలకు సరసమైన, న్యాయమైన ధరలు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రీన్ స్కూల్ టీచర్ కు రామరాజు అభినందన పురస్కారం ప్రదానం.

వృక్షో రక్షతి రక్షితః చెట్లు దేవతామూర్తులు





**పాతపట్నం జూలై 01, ప్రజా జ్యోతి న్యూస్** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం.అవలంగిలో ప్రధానోపాధ్యాయురాలు జమినివలస సరోజిని అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయుడు డొక్కర ధనుంజయరావు గారికి సన్మానం చేసి, రామరాజు అభినందన పురస్కారం ప్రదానం చేయడమైనది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ డొక్కర ధనుంజయరావు ఈ పాఠశాల ఆవరణలో 2022 ఆగస్టు 15 నుండి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్వపు ప్రధానోపాధ్యాయులు బి. గొల్లవాడు, తోటి ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో కొనసాగిస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులచే 199 మొక్కలు నాటించారు. రామరాజు ఛారిబుల్ ట్రస్ట్ పూర్వపు అధ్యక్షులు డోకిపర్తి షణ్ముఖరావు మాస్టారు జయంతి సందర్భంగా ఈరోజు నాటిన మొక్కతో మొత్తం 200 మొక్కలు నాటినట్టు అయినది. విద్యార్థులకు ఒకపక్క నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడినబోధనను అందిస్తూ మరోపక్క సమాజహితముకోరి వారిచే మొక్కలు నాటిస్తున్నారు.. మొక్కలు నాటడం ద్వారా కాలుష్య రహిత పర్యావరణాన్ని ఏర్పరచవచ్చని విద్యార్థులకు అవగాహన పరచడం ద్వారా ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు స్వచ్ఛందంగా మొక్క నాటేటట్లు చేయగలిగారు. జలుమూరు మండలం చల్లవానిపేట, ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాకిమిడి, పాతపట్నం ప్రాంతములలో గల నర్సరీలలో దొరికిన మొక్కలను తెచ్చి విద్యార్థులతో నాటిస్తున్నారు. చెట్లును రక్షిస్తే చెట్లు మనల్ని రక్షిస్తాయి అని,చెట్లు దేవతా నిలయాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.రమేష్, ఎల్. మాధవరావు, పి. కృపానందం, పి.జయ,ఎన్. రత్నకుమార్,ఎన్.దిలీప్, ఇ.జ్యోతి, ఎస్.సత్యనారాయణ, పి.రాజనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముత్తయిపాలెంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై శక్తి బృందం అవగాహన




**బాపట్ల జూలై 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళా భద్రతపై శక్తి బృందాలు నిరంతరం చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు, శక్తి బృందాల ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో మంగళవారం ముత్తయిపాలెం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం ఎస్ఐ అనిత మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాల నిషేధ చట్టం, శక్తి యాప్ లాంటి కీలక అంశాలపై విద్యార్థినుల్లో అవగాహన పెంచడం ముఖ్యలక్ష్యమని చెప్పారు. శక్తి యాప్ ద్వారా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందవచ్చని వివరించారు. బటన్ ఉపయోగించే విధానం వివరించి, ప్రతి విద్యార్థి తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి బృంద సభ్యులు ఏఎస్ఐ రాజ్యలక్ష్మి కానిస్టేబుల్స్ జానకి, వేణు, ముని బాబు , కుటుంబరావు నాయక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ స్కూల్ గా మార్చవద్దు

బేసిక్ ప్రైమరి స్కూల్ గానే కొనసాగించాలి

తమ పాఠశాలను తరలించవద్దు



**బూర్జ( ప్రజా జ్యోతి)** తమ పాఠశాలలో 3,4,5 తరగతులను వేరే పాఠశాలకు తరలించ వద్దంటూ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తో కలిసి వైకుంఠపురం పాఠశాల ముందు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. 3,4,5 తరగతులను ఉప్పినివలస ప్రైమరీ మోడల్ స్కూల్ కు తరలించారు..దీనిపై గతంలో హైవే క్రాసింగ్, కెనాల్ క్రాసింగ్ కారణం తో నిలుపదల చేయటం జరిగింది... మరల ఇప్పుడు అదే పని గా విద్యాశాఖఅధికారులు ఒత్తిడి తో. పాఠశాలను తరలించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు నిరసనగా హెచ్ఎం పాఠశాలల్లో ఉండగానే నిరసన చేపట్టడం జరిగింది. వైకుంటపురం గ్రామపంచాయతీలో వైకుంటపురం తో పాటు బొడ్డపాడు, అల్లిపల్లిగూడా గ్రామాలు ఉన్నాయి... ఈ మూడు గ్రామాల నుండి విద్యార్థులు వైకుంఠపురం లో ఉన్న ప్రాథమిక పాఠశాలకే వస్తుంటారు ఇప్పుడు ఉప్పినివలస మోడల్ ప్రైమరీ స్కూల్ కి వెళ్లాలంటే. ఒక కెనాల్ తో పాటు శ్రీకాకుళం - పాలకొండ రాష్ట్ర రహదారి దాటుకుని వెళ్ళాల్సి వస్తుంది దింతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కావున విద్యార్థులు ఉప్పిని వలస ప్రైమరీ మోడల్ స్కూల్ కి ఎలా వెళ్తారని ఇటు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు నిలదీస్తూన్నారు . సర్పంచ్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నినాదాలు చేశారు ఇప్పటికైనా. గతంలో ఉండే విధంగా 1 నుండి 5వ తరగతి వరకు బేసిక్ ప్రైమరీ స్కూల్ గా కొనసాగించాల్సిందిగా తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకట సత్యం బొడ్డేపల్లి,, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ టి హైమావతి వార్డు మెంబర్స్, విద్యార్థి, విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన టిడిపి యువ నాయకులు

ఎస్ .రాజీవ్ కృష్ణ



**తాళ్లపూడి ,జూలై 1,ప్రజాజ్యోతి న్యూస్** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మరియు పేదల సేవల కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాజమండ్రి ఎయిర్ పోర్టులో మర్యాద పూర్వకంగా కలిసి వెంకటేశ్వర స్వామి ప్రతిమ ను అందించి సాదర స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎస్. రాజీవ్ కృష్ణ ఈ సందర్భంగా నియోజకవర్గ లో ఉన్న పరిస్థితులపై ముఖ్యమంత్రికి క్లుప్తంగా వివరించడం జరిగింది

## వైయస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే తలారి



**తాళ్లపూడి ,జూలై 1, ప్రజాజ్యోతి న్యూస్** రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం. పోలీస్ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలి మాజీ ఎమ్మెల్యే తలారి డిమాండ్. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట పంచాయతీ సూరయ్యపేట వద్ద గల జగనన్న కాలనీ సింహ ద్వారం గేటు వద్ద గల వైయస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు. ఈ విషయమై తాళ్లపూడి పోలీసులకు ఫిర్యాదు చేసిన వైసిపీ నాయకులు. రెండవరోజు కూడా అదే విగ్రహాన్ని మరి కొంత పాడు చేసారని ఆరోపించారు. ఈ సంధర్బంగా కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సంఘటనా స్థలానికి చేరుకొని దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా విద్య వైద్య రంగాలకు విశిష్ట సేవలు అందించిన మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం విద్రోహ చర్యగా తలారి అభివర్ణించారు. తాళ్లపూడి మండలంలోని పలు గ్రామాల వైకాపా నాయకులు ఆయన వెంట ఉన్నారు

## పాతపట్నం మండల కేంద్రం స్థానిక దువ్వారి వీధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్ ..



**పాతపట్నం జూలై 01, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజక వర్గ కేంద్రం స్థానిక దువ్వార వీధిలో,ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరించారు. అలాగే రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని పింఛన్ పెంచి ఒకటో తారీకు సెలవు దినాలు అయితే ముందు రోజే పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క చంద్రబాబు నాయుడు కి చెందుతుందని ఎమ్మెల్యే కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పైల బాబ్జి, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, అక్కాంధ్రా ఆసా అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లి లో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు








**తాళ్లపూడి,జులై1,ప్రజాజ్యోతి న్యూస్** ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమం పి.4 ఇది మీ బాధ్యత.. సమాజం మీకు ఎంతో ఇచ్చింది. అందులో కొంత తిరిగి ఇవ్వలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలోని పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దే పథకాన్ని రూపొందించుకొని తద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేస్తానని ఆయన అన్నారు. సమాజంలో 10 శాతం ఉన్నతమైన ఆదర్శవంతు లైన కుటుంబాల నుంచి సమాజంలో దిగువన ఉన్న 20 శాతం మంది ప్రజలను దత్తత కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన అన్నారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్ (పి 4) కార్యక్రమం ద్వారా ధనిక, పేదల వర్గాల మధ్య తారతమ్యం తగ్గించేందుకు గాను కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. సంపన్న వ్యక్తులు పేద కుటుంబాలను దత్తత తీసకొని వారి జీవనశైలి మార్చి ఆర్థిక పరిపుష్టికి పాటు పడాలని ఆయన అన్నారు. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పి4 వ్యవస్థ ద్వారా పేదరిక నిర్మూలన పై విధివిధానాలపై ముందుకు వెళుతున్నామని ఆయన అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి దిక్సూచి వలె పనిచేసేలా చర్యలు చెబుతున్నామని అన్నారు. 2029 సంవత్సరం నాటికి పేదరికం పూర్తిగా నిర్మూలించటమే పి4 ప్రధాన లక్ష్యమన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల్ని ఆస్తిగా భావించి వారికి మెరుగైన భవిష్యత్తు కోసం పాటు పడాలని సూచించారు. నైపుణ్యం పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మూడు దశల్లో ఆ కుటుంబాన్ని అండగా నిలబడి ఆ కుటుంబ ఉన్నతికి తమ వంతుగా బాధ్యత తీసుకోవాలని కోరారు. 9,55,000 లక్షల కోట్ల పెట్టుబడులు వొచ్చి రాష్ట్రంలో 9 లక్షల 55 వేలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతోందని వెల్లడించారు. 2029 నాటికి పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదరికం నుంచి మేము పైకి రావడం జరిగిందన్నారు. అంబేద్కర్ వంటి వ్యక్తులు పేదరికం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన తీరు ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు. ప్రతినెల మొదలు తారీకు వస్తే పేదవారికి గుర్తుకొచ్చేది పింఛను పంపిణీ అని ఆయన అన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఉండే ప్రతి ఒక్కరు పేదలకు అందించే సేవలు మనస్ఫూర్తిగా ఉండాలని, మొదటి తేది వస్తే నిద్ర లేవగానే ఆనందంతో ఊరంతా కళకళలాడుతూ ఒక పండగ వాతావరణంలో ప్రభుత్వ ఉద్యోగులు పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలియజేశారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున వారి ఖాతాకు నేరుగా జమ చేయడం జరుగుచున్నదని ఆయన అన్నారు. గతంలో తన తల్లి తన చిన్నతనంలో వంట కోసం కష్టపడ్డ కష్టం రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ పడకూడదని ఉద్దేశంతో దీపం పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు, ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. దివ్యాంగుల పింఛను 3000 నుంచి 6000 రూపాయలకు పెంచిన గంట కూడా కూటమి ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాల కల్పనతో పాటు నైపుణ్యాన్ని కూడా అభివృద్ధి చేసినప్పుడే వారి జీవనశైలి భారీ ఆర్థిక పరిపుష్టి పొందగలుగుతారని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలు స్వైర విహారం చేస్తున్నాయని, ఎవరైనా మత్తుపదార్థాల విక్రయాలకు పాల్పడితే వారిని ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు మరింత చెరువ లోనికి తెచ్చేందుకు వాట్సప్ ఈ గవర్నెన్స్ ను వినియోగంలోనికి తీసుకురావటం జరిగిందనీ అన్నారు. తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లునేరుగా తల్లుల ఖాతాలో చెల్లించడం జరుగుతోందని సీఎం తెలిపారు. కేంద్రం తో సమానంగా రైతుల ఖాతాలకు అన్నదాత సుఖీ భవ నిధులను విడుదల చెయ్యడం జరుగు తుందన్నారు. కొవ్వూరు సి హెచ్ సి ఆసుపత్రిని 50 నుంచి 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేస్తామని ఆయన హామీ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా నిర్మిస్తామని ఆయన తెలియజేశారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని అన్ని ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జల వనరులు శాఖ మంత్రి ఆమేరకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని సూచనల చేస్తున్నట్లు తెలియ చేశారు. గోదావరి జిల్లా పరిధిలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చెయ్యడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఉద్యోగ,రైతు వ్యతిరేకి చంద్రబాబు

దయనీయ స్థితిలో రైతన్నలు ,నిరుద్యోగులు
మ్యానిఫెస్టోకు మంగళం పలికిన కూటమి ప్రభుత్వం
ఉద్యోగ అవకాశాలు కోసం యువత పడిగాపులు
పెట్టుబడి సాయం కోసం రైతుల ఎదురుచూపులు
వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు

**శ్రీకాకుళం, ప్రజా జ్యోతి న్యూస్ :** ఉద్యోగ,రైతు వ్యతిరేకి చంద్రబాబు పాలనలో రైతన్నలు ,నిరుద్యోగులు దయనీయ స్థితిలో ఉన్నారని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) అన్నారు. మంగళవారం నాడు విలేఖర్లతో ఆయన మాట్లాడారు. గత ఏడాదిగా కూటమి హయంలో జరుగుతున్న జరిగిన కార్యక్రమాలు కూటమి పాలనకు నిదర్శనమన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో నాలుగు సంవత్సరాలు రైతు భరోసా ఇస్తానన్నప్పటికి ఐదు సంవత్సరాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక ఏడాదికి రూ. 12,000 చొప్పున ఇస్తామని చెప్పిన రూ. అలాగే రైతుల తాలూకా పంటల భీమా ప్రీమియం ను ప్రభుత్వ చెల్లించి ఆదుకున్నదన్నారు. రైతుల పంటలకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూసిందని పేర్కొన్నారు. కరోనా వంటి విపత్తులలో కూడా రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించడం కాకుండా రైతులను ప్రోత్సహించిందన్నారు. గత ఏడాదిగా ప్రభుత్వం చూపించిన అసమర్థత నిర్ణయాల వల్ల చిత్తూరు జిల్లాలోని మామిడి కిలో రెండు రూపాయలు చేరడంతో పాటు , ప్రకాశం జిల్లాలోని పొగాకు పంటను కూడా కొనలేని ధైయనీయస్థితికి చేరుకుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మిరపకు క్వింటాకు 25 నుంచి 30 వేలు ధర పలికినప్పుడు రైతులు ఎంతో సంతోషించారన్నారు.నేడు మిరప ధర 8000 నుండి 11,000 మధ్యన ఉండటంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని అవేదన వ్యకం చేశారు.ఇటీవల బాగా ప్రాచుర్యం పొందుతున్నటువంటి పామ్ ఆయిల్ పంట కూడా తెగ నరికే పరిస్థితి వస్తుందని, ఎందుకంటే గత 15 రోజుల్లో టన్నుకు నాలుగు నుంచి ఐదు వేలు ధర తగ్గిందన్నారు. ప్రభుత్వం ఒక పక్కన పంట మార్పిడి కింద పామాయిల్ ప్రోత్సహించడం అలాగే దానిని గిట్టుబాటు ధర చూడకుండా ఉండడం రైతుల ముంచడమేనన్నారు.ముఖ్యంగా వరి రైతులకు సన్న రకాలైన సాంబ మసూరి , షుగర్ లెస్ రకాలు గతంలో క్వింటాకు 2500 పలుకుగా నేడు 1700 మాత్రమే మాత్రమే పలుకుతుందని,రైతులకు ఇది దిక్కుతోచని విషయంగా మారిందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రైతులు వ్యవసాయం పైన ఆధారపడడం వల్ల తీవ్రమైన ఒడిదుడుకులకు లోనై వ్యవసాయ రంగాన్ని విడిచిపెట్టే దయనీయ పరిస్థితి రాబోతుంది ఇది ముమ్మాటికి నిజమని పేర్కొన్నారు. అక్వా రంగంలో రొయ్యల పరిస్థితి మరి చెప్పాల్సిన పని లేదని ,ఎందుకంటే ధరలో 50% పైన పడిపోయి తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారన్నారు. ఇక ఉద్యోగాలు విషయానికొస్తే గత ఏడాదిగా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన



పోలేదన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సి ఇస్తానన్న సీఎం మాట మరిచి కనీసం పిఆర్సి కమిషన్ కూడా వేయలేని పరిస్థితిలో ఉన్నారని, అలాగే పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. పెండింగ్ డిఏ ల వల్ల రిటైర్డ్ అయిన ఉద్యోగులకు తీవ్ర నిరాశ కలుడంతో బ్రతికుండగా వస్తుందని ఆశ వదులుకోవాల్సి వస్తుందన్నారు. ఇది నిజంగా ఉద్యోగులపై ఉక్కు పాదం మోపింది అని చెప్పవచ్చునన్నారు. కొత్త కొత్త రూల్స్ తీసుకొచ్చి గ్రామ సచివాల వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో పాటు సచివాలయంలో ఉద్యోగులకు తమ మండల పరిధిలో పనిచేయకూడదని నిబంధన ఈ పూర్తిగా వ్యతిరేకమైనదన్నారు. కనీస వేతనంతో పనిచేస్తున్న వీరికి గజిటెడ్ అధికారుల రూల్స్ ను చూపించి బదిలీ చేయడం అన్యాయంమన్నారు. ఇది పూర్తిగా రైతు వ్యతిరేక , ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వం అనడానికి ఇంతకంటే నిదర్శనం అవసరం లేదని స్పష్టం చేశారు.

# కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూల్చివేశారు


ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**బద్వేల్ జూలై 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం బయనపల్లెలో ఇటీవల కూల్చివేసిన వైఎస్సార్సీపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని మంగళవారం నాడు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుమారు ఎనిమిది సంవత్సరాల క్రితం శ్రీకాంత్ రెడ్డి ఇంటిని నిర్మించుకొని విద్యుత్ మీటరు బిల్లు, ఇంటి పన్ను కడుతూ, ఎనిమిదేళ్లుగా అక్కడే నివాసం ఉంటుంటే ఇప్పుడు చెరువు భూమి అంటూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఇంటిని కూల్చి వేయడం చాలా దారుణమన్నారు. కేవలం శ్రీకాంత్ రెడ్డి వైఎస్సార్సీపీ వ్యక్తి కావడంతోనే ఇలాంటి కక్షపూరిత చర్యలకు దిగారన్నారు, బడి, గుడి వద్దే మద్యం షాపులున్నాయని చెప్తే పట్టించుకోరు కానీ, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రం అమలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోందని, రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన విధంగా బుద్ధి చెప్తారన్నారు. శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్సిపి లో మంచి పట్టు ఉందనే ఉద్దేశంతోనే ఆయన ఇంటిని కూల్చివేయడం జరిగిందన్నారు. 8 సంవత్సరాల క్రితం శ్రీకాంత్ రెడ్డి ఇంటి పక్కన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సిసి రోడ్డు కూడా వేయడం జరిగిందని



చెరువుతట్టులో ఇల్లు ఉంటే సిసి రోడ్డు ఎలా నిర్మిస్తారని ఆయన కూటమి నేతలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవసాని ఆదిత్య రెడ్డి, జడ్పిటిసి వంకెల పోల్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి తోపాటు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు.



**పాతపట్నం జులై 01, ప్రజా జ్యోతి న్యూస్..** ప్రజాప్రయోజనాలే పరమావధిగా భావించి, పేద ప్రజల అభ్యున్నతే తన అభిమతమని తలచి, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామరాజు మాస్టారు

## అమరావతి నిర్మాణానికి సాయం అందించిన టిడిపి నాయకులు

నామా. కొండబాబు



**తాళ్లపూడి, జులై 1, ప్రజాజ్యోతి న్యూస్** అమరావతి నిర్మాణంలో భాగంగా తన వంతు సాయంగా తాడిపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నామా. కొండబాబు ఉదాహరణ చాటుకున్నారు. పింఛన్ పంపిణీ మరియు పేదల సేవలో భాగంగా మలకపల్లి గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కితన సొంత నిధులనుండి లక్ష రూపాయల చెక్కును చంద్రబాబు నాయుడుకి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కొండబాబును ముఖ్యమంత్రి అభినందించారు ప్రతి ఒక్కరూ అమరావతి నిర్మాణంలో భాగం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి. వెంకటేశ్వరరావు ఉన్నారు

## అక్రమ ఇసుక రవాణా కు అడ్డు కట్ట లేదా..

తాడిపూడి ర్యాంపులపై ధ్వజమెత్తిన ఎంపీపీ.

జొన్నకూటి పోసిరాజు



**తాళ్లపూడి, జూలై1, ప్రజా జ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం తాడిపూడి లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ఎంపీపీ. జొన్నకూటి పోసి రాజు ఆరోపించారు. జూలై 1 వ తారీఖున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కారణంగా ఇసుక ర్యాంపుల వద్ద ఇసుక రవాణా కానీ ఎటువంటి లావాదేవీలు జరపదరాదని అధికారులు ఆదేశాలు జారీచేసిన అధికారుల మాట పెడచెవిన పెట్టి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో బోట్మెన్ సొసైటీ నుండి పెద్దపెద్ద మిషన్లతో డ్రెడ్జింగ్ చేస్తూ ఇసుకను అదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారని అన్నారు. స్థానిక తహసీల్దార్ కి ఫిర్యాదు చేశామని చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వివరణ ఇచ్చినట్టు తెలిపారు.

## సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** జూలై ఫస్ట్ 2025 స్టేట్ బ్యాంక్ ఫౌండేషన్ డే మరియు డాక్టర్స్ డే లను పురస్కరించుకొని పొందూరు శ్రీ కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పలువురిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా పొందూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సి.హెచ్. ప్రసాద్ రావు కు అభినందనలు తెలియజేస్తూ సన్మానం చేశారు. వీరితో పాటు వైద్య రంగంలో సేవలు అందిస్తున్న పొందూరు గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ పేరాడ సుజాత, పొందూరులో గల రిటైర్డ్ డాక్టర్స్ ఎర్ర మల్లి బాబు, డివిఎస్ ప్రకాష్ రావు లను డాక్టర్స్ డే సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.

## తల్లికి వందనం పథకానికి ఎవరు అర్హులు ప్రభుత్వ ఉద్యోగస్తుల పిల్లల లేక పేద పిల్లల.

**అనంతగిరి. జులై.1 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** కూటమి ప్రభుత్వం పేద విద్యార్థిని. విద్యార్థులకు ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ఎవరికి వర్తిస్తుంది. పథకం పొందాలంటే ఎవరు అర్హులు ఉద్యోగస్తులు పిల్లల లేక పేద పిల్లల అనే సందేశం కలుగుతుంది గిరిజన నాయకులకు. మండలంలో గుమ్మ పంచాయతీలో ఒక ప్రభుత్వఉపాధ్యాయుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద డబ్బులు తల్లి ఖాతాలో జమ అయ్యాయని. నిరుపేద పేద పిల్లలకు ఎందుకు ఈ పథకం వర్తించటం లేదని కరివేసు గ్రామానికి చెందిన గ్రామ పెద్ద తెలుగుదేశం పార్టీ నాయకుడు పాడి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రశ్నించారు. తప్పుడు ధృవపత్రాలతో ప్రభుత్వానికి సమాచారం అందించి తల్లికి వందనం పథకం డబ్బులు తీసుకున్నారని వీటిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి పేద పేద గిరిజన పిల్లలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు కోరారు.

# ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జన్మ దినోత్సవం సందర్భంగా శ్రీ నీలమణి దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు.





**పాతపట్నం జూలై 01 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జన్మదిన సందర్భంగా పాతపట్నంలో కొలువైయున్న ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో వేద మంత్రోచ్చారణల నడుమ ఎమ్మెల్యే కి సాదర స్వాగతం పలికి, ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆయన జన్మ దినోత్సవం సందర్భంగా అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అధికారులు స్థానిక అర్చకులచే ఆశీర్వచనం అందుకొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పైల బాబ్జి, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, పెద్దింటి శ్రీనివాసరావు,మహేంద్ర విద్యాలయాల సంస్థ అధినేత శాసనపూరి మధుబాబు,నియోజక వర్గం టిడిపి నేతలు ఆయన వెంట పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారుడి ఇంటికే పింఛన్‌తో పాటు నేతల పరామర్శ బాపట్లలో ప్రత్యేక కార్యక్రమం

పింఛన్ కేవలం డబ్బు కాదు ప్రభుత్వం తోడుగా ఉందని చెప్పే మాట

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు





**బాపట్ల జూలై 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం మర్రిపూడి, పూండ్ల, గోపాపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా వృద్ధుల చేతికి పింఛన్ అందజేస్తూ, వారి సమస్యలు వివరంగా అడిగి తెలుసుకున్నారు.పింఛన్ కేవలం డబ్బు కాదు. అది ప్రభుత్వం తోడుగా ఉందని చెప్పే మాట అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేర్కొన్నారు.ఒక వృద్ధ మహిళ చెయ్యి పట్టుకొని భరోసా కల్పిస్తున్న దృశ్యం స్థానిక ప్రజలను ఆవేశభరితుల్ని చేసింది. పాలకులు ప్రజల మధ్య చేరువగా ఉండే ఈ రకమైన కార్యాచరణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశ్వాసం పెంచుతాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, ఎం.ఆర్.ఓ సలీమా, మండల అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, ఎం.పి.డి.ఓ బాబురావు, పి.ఆర్.ఏ.ఈ మోసన్ రావు, తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు:

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.





**పోడూరు /పెనుమంట్ర, జులై 1,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెనుమంట్ర మండలం, ఆలమూరు గ్రామం ఇందిరమ్మ కాలనీలో పర్యటించి స్వయంగా లబ్దిదారులకు పింఛన్లు అందజేసి వారి కుటుంబ యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా, లేదా అంటూ ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నట్లు కలెక్టర్ కు లబ్ధిదారులు వివరించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి జిల్లాలో 4,600 సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,23,837 మంది లబ్దిదారులకు గాను 1.18 లక్షలు వృద్ధులు, 49 వేలు వితంతువులు, 6 వేల తొమ్మిది మంది ఒంటరి మహిళలు, 4,500 మంది మత్స్యకారులు, 2,500 మంది చేనేత, 27 వేల విభిన్న ప్రతిభావంతులు, వివిధ రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మొత్తం రూ.96.51 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. సాయంత్రానికి నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తయ్యేలా ఏర్పాటు చేశామని కలెక్టర్ చదలవాడ నాగరాణి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట సురేష్పెనుమంట్ర తహాసిల్దార్ వై.రవి కుమార్, ఎంపీడీఓ ఎం.ఎస్ ప్రభాకర్ రావు, సర్పంచ్ మేడపరెడ్డి వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి ఎం.సుధారాణి, ఎంపీటీసీ పలివెల ఆశాలత, టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, కడలి ఏడుకొండలు బిజెపి మండల అధ్యక్షులు రవి, తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ హయాంలో రాష్ట్రం ధ్వంసమైంది.







సుపరిపాలనలో - తొలి అడుగు భవిష్యత్తుపై ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత మన అందరిపై ఉంది

కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజానీకానికి సుపరిపాలన అందిస్తున్నాము.

**నందిగామ జులై 1 - (ప్రజాజ్యోతి)** నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు బుధవారం రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమము పై రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఎమ్మెల్యే సౌమ్య ఆదేశానుసారం అవగాహన సదస్సు కార్యక్రమములో విజయవాడ పార్లమెంట్ కబ్ ఇంచార్జి షేక్ ఖాజా, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణ్యం బోస్, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకటసత్యనారాయణ బాబు , నందిగామ మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణ కుమారి, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రం ధ్వంసమైంది. ఐదేళ్ల కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఎప్పటికప్పుడు సమన్వయంతోముందుకెళు_మాన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు కూటమి ప్రభుత్వంలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకోని వెళు_న్నామని తెలియజేస్తూ రేపటి నుంచి పై రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం చేపట్టనున్న సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమము కంచికచర్ల నుంచి ప్రారంభం కానున్నదని తెలియజేస్తూ ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని సంక్షేమం ప్రజలకు తెలియజేయాలని ఇందులో భాగంగా క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లు స్థానిక కూటమి నేతలతో కలిసి సమన్వయంతో పనిచేసుకుంటూ పోవాలని తెలియజేసారు. కార్యక్రమములో మండల పట్టణ తెలుగుదేశం పార్టీ ఆద్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టిడిపి ని విజయవంతం చేయండి

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ





**బాపట్ల జూలై 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణ టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇంటింటికి టిడిపి లో బూత్ ఇన్‌ఛార్జిలే అగ్రభాగంగా పనిచేయాలని తెలిపారు. నియోజకవర్గంలోని 202 బూత్‌ల పరిధిలో రోజుకు కనీసం 50 ఇళ్లకు వెళ్లి, 23 నిమిషాల వ్యవధిలో ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలు యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు.ఏడాదిలో ఏమి చేశాం అనే విషయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని చెప్పారు. గత ఐదేళ్ల వైఫల్యాల్ని వివరించి, భవిష్యత్తు పై ప్రజల్లో నమ్మకం కల్గించాల్సిన అవసరం ఉందని సూచించారు . పాత, కొత్త కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ సమష్టిగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలియజేశారు .ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న

ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం.శ్రీనివాస్





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 1** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం. శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా నిర్విరామంగా కొనసాగించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అవ్వా తాతలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి నెల మొదటి రోజున అర్హులైన వారందరికీ పెన్షన్ల నగదును అందించాలని అధికారులందరికీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చైర్మన్ బొరగం. శ్రీనివాస్, అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై. కొండల్ రావు , పోలవరం క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల. కొండబాబు, (రాజా) పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ నేరాలు ట్రాఫిక్ పై అవగాహన కలిగిఉండాలి

రూరల్ సీఐ నాగభూషణ్



**బద్వేల్ జూలై 1 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు బద్వేల్ మండల పరిధిలోని బాలయపల్లి గ్రామము ఎస్సీ కాలనీ నందు ప్రజలతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా రూరల్ సీఐ నాగభూషణ్, ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామంలో రోడ్ పక్కనే ఉండే ఇండ్లలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున జాగ్రతగా ఉండాలన్నారు, సైబర్ నేరాలు, మత్తుపదార్థాలు (డ్రగ్స్ ) మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు, ముఖ్యంగా గ్రామములో ఎటువంటి సమస్యలు తలెత్తినను ఎటువంటి తగాదాలు పడకుండా పోలీస్ వారిని సంప్రదించి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని వారికి సూచించారు.

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలి

సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్



**కంచికచర్ల, జూలై 01- (ప్రజా జ్యోతి)** వర్షాకాలం కావడంతో అసలే వర్షాలు ఎక్కువగా ఉన్న సందర్భంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవాలని సర్పంచ్ ఏర్పుల సునీత సూచించారు.ప్రజలు ఇళ్లలో నీరు వినుకుడు గుంటలు ఏర్పరచుకొని వాడుకోవాలని,ఇండ్ల మధ్య పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి ఒక్కరూ శానిటైజర్ తో చేతులుశు భ్రపరుచుకోవాలని,ఆహార వ్యర్థాలను నిలువ ఉంచరాదని,తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా టబ్బులలో వేసి ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ వాహనాలలో తప్పనిసరిగా వేయాలని సర్పంచ్ సునీత తెలియజేశారు.అలాగే గ్రామపంచాయతీలో ఉన్న అన్ని వార్డులలోని ప్రజలు మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్,వంటి సీజనల్ వ్యాధుల బారి న పడకుండా పారిశుద్ధ్యాన్ని ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందితో పరిశుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు జలుబు దగ్గు జ్వరం ఉన్నచో వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యుల సూచనల పాటించి ఆరోగ్యంగా ప్రతి ఒక్కరూ ఉండాలని కోరారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com